ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాల్లో విజ్ఞాన్ పత్రికకు విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 99517 75293

VIGNAN PATRIKA

APTEL/2024/89102

# విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 89 ఎడిటర్ : కలికి ఉదయ్ కుమార్ రెడ్డి శుక్రవారం 01 మే 2026 పేజీలు : 04 వెల : 02

## ఆస్ట్రేలియాలో మనోళ్లే అత్యధికం



కాన్‌బెర్రా : ఆస్ట్రేలియాలోని వలసదారుల్లో భారతీయులే అత్యధికంగా ఉన్నారు. బ్రిటన్ వలసదారులు ఇప్పటివరకు మొదటిస్థానంలో ఉండగా, తాజాగా భారతీయులు వారిని అధిగమించారు. ఆస్ట్రేలియన్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ గణాంకాల ప్రకారం, ప్రస్తుతం ఆ దేశంలో ప్రవాస భారతీయుల సంఖ్య సుమారుగా 9,71,020కు చేరుకుంది. అంటే దేశ జనాభాలో 5.2 శాతం మంది మనవాళ్లే. ఆ దేశానికి వలస వచ్చిన ఇంగ్లండ్ పౌరుల సంఖ్య 9,70,950గా ఉంది. 2013 గణాంకాలతో పోల్చితే ఆస్ట్రేలియాలో ఇంగ్లండ్ పౌరుల సంఖ్య 10 లక్షలకుపైగా తగ్గింది.

## ‘కోహినూర్‌ను భారత్‌కు తిరిగి ఇచ్చేయాలి’



న్యూయార్క్ : భారతీయ అమెరికన్, న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీ భారత్ పట్ల తన అభిమానాన్ని చాటుకున్నారు. నాలుగురోజుల అధికారిక పర్యటన నిమిత్తం అమెరికాకు వచ్చిన బ్రిటన్‌రాజు కింగ్ చార్లెస్, రాణి కామిల్లాలను మర్యాదపూర్వకంగా మేయర్ మమ్దానీ బుధవారం న్యూయార్క్‌లో కలుసుకున్నారు. అయితే, కింగ్ చార్లెస్‌తో ప్రైవేట్‌గా సమావేశమైతే.. కోహినూర్ వజ్రాన్ని భారత్‌కు ఇచ్చేయాలని ఆయన్ని కోరేవాణ్ని అని మమ్దానీ చెప్పుకొచ్చారు. ట్విన్ టవర్స్‌పై 2001 ఉగ్రదాడి బాధితుల స్మారకార్థం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి బ్రిటన్ రాజు, రాణి హాజరై మృతులకు నివాళులు అర్పించారు.

# రూ.1208.41 కోట్లతో క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్ల నిర్మాణం

**సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం**

**ఉద్యోగ, మౌలిక వసతులు వంటి అంశాలపై కీలక నిర్ణయాలు**

**దాదాపు 41 అజెండా అంశాలకు ఆమోదం**



ఉద్యోగ, మౌలిక వసతులు, వ్యవసాయం, పట్టణాభివృద్ధి, పెట్టుబడుల వంటి అంశాలపై రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం దాదాపు 41 అజెండా అంశాలకు ఆమోదం తెలిపింది. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్ క్యాబినెట్ నిర్ణయాలను వెల్లడించారు. మున్సిపాలిటీలకు చెందిన ఆస్తుల లీజ్ రెన్యూవల్, అద్దె నిర్ణయ విధానాల సవరణలకు అలానే అమరావతిలో పలు కీలక నిర్మాణాలకు సంబంధించి క్యాబినెట్ పరిపాలనా అనుమతులకు మంత్రివర్గం పచ్చజెండా ఊపిందన్నారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ 2000 బ్యాచ్‌కు చెందిన 385 మంది కానిస్టేబుళ్లను హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు ఆమోదించింది. రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల్లో మ్యూటేషన్ ఛార్జీలను ఒకే విధంగా అమలు చేసే చట్ట సవరణ ప్రతిపాదనలకు అంగీకారం తెలిపింది. హైకోర్టు, జిల్లా న్యాయస్థానాల్లో చీఫ్ కోర్ట్ మేనేజర్, సీనియర్ కోర్ట్ మేనేజర్లు, కోర్ట్ మేనేజర్లతో కలిపి 21 కొత్త పోస్టులు సృష్టికి ఆమోదం లభించింది. దిల్లీలోని ఏపీ భవన్‌లో అడ్వకేట్స్-ఆన్-రికార్డ్ కార్యాలయంలో ఆఫీస్ మేనేజర్ పోస్టును సెక్షన్ ఆఫీసర్‌గా అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్, ఈటీసీ శిక్షణ కేంద్రాల్లో 20 పోస్టులు (6 రెగ్యులర్, 14 అవుట్ సోర్సింగ్) సృష్టించే ప్రతిపాదనకు ఆమోదం లభించింది.

**దిల్లీలో కొత్త ఏపీ భవన్ నిర్మాణం:** అదనంగా మరో 9 ఆఫీస్ సబ్‌ఆర్డినేట్ పోస్టులను అవుట్‌సోర్సింగ్ ద్వారా భర్తీ చేసే ప్రతిపాదనకు అంగీకారం తెలిపింది. ప్రకాశం జిల్లా రామాయపట్నంలో నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు రూ.354 కోట్ల మేర పాలనా అనుమతులకు క్యాబినెట్ ఆమోదించింది. ఏపీ మార్క్‌ఫెడ్‌కు రూ.1800 కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ గ్యారంటీ ఇచ్చే ప్రతిపాదనకు అలానే దిల్లీలో 11.5 ఎకరాల్లో రూ.124.50 కోట్ల అంచనాతో కొత్త ఏపీ భవన్ నిర్మాణ ప్రతిపాదనకు అంగీకారం తెలిపింది. నెల్లూరు, కాకినాడ, కర్నూలు, కడప ప్రాంతాల్లో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రాజెక్ట్ విలువపై 2 శాతం స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇచ్చే ప్రతిపాదనకు ఇంక కృష్ణా నది తీర రక్షణ పనులకు రూ.443.26 కోట్లతో 3 ప్యాకేజీలకు సవరించిన పరిపాలనా అనుమతులు ఇచ్చారు.

## జూన్‌లో రాష్ట్రానికి ప్రధాని మోదీ

**టీడీపీ మహానాడు వేదిక నెల్లూరుకు మార్పు!**

**మహానాడు వేదిక శ్రీకాకుళం నుంచి నెల్లూరుకు మార్చే అవకాశం**

**మే 27, 28, 29 తేదీల్లో మూడురోజుల పాటు ఉత్తరాంధ్ర ప్రాంతంలో మహోత్సవాలు**

**స్థలం కోసం వెతుకులాట**

తెలుగుదేశం పార్టీ పసుపు పండుగ మహానాడు వేదిక శ్రీకాకుళం నుంచి నెల్లూరుకు మార్చే అవకాశంపై పార్టీ వర్గాల్లో చర్చలు సాగుతున్నాయి. మే 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఘనంగా ఈ మహోత్సవాన్ని నిర్వహించాలని పార్టీ ముందుగా నిర్ణయించుకుంది. శ్రీకాకుళంలో ఈ వేడుకను నిర్వహించేందుకు పార్టీ నేతల మధ్య ఏకాభిప్రాయం కూడా ఏర్పడింది.

**రెండూ ఒకే చోట అయితే సమస్యలు:** కానీ, జూన్ నెలలో భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవం, అలాగే ఉత్తరాంధ్రలో పలు కార్యక్రమాల్లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనడానికి రాష్ట్రానికి రాబోతుండటంతో ఈ విషయం మరోసారి పునరాలోచనలోకి వచ్చింది. ప్రధాని పర్యటన ఏర్పాట్లు, మహానాడు నిర్వహణ రెండూ ఒకే ప్రాంతంలో ఉంటే సాంకేతిక సమస్యలు, నిర్వహణలో ఇబ్బందులు కలగవచ్చని పార్టీ అధిష్ఠానం భావిస్తోంది.



## బెంగళూరును ముంచెత్తిన వానలు



బెంగళూరు, ఏప్రిల్ 30 : కర్ణాటకలోని బెంగళూరులో బుధవారం సాయంత్రం కురిసిన అకాల భారీ వర్షం ఆరేండ్ల బాలిక సహా ఏడుగురిని పొట్టనబెట్టుకుంది. నగరంలో హఠాత్తుగా భారీ గాలులతో వర్షం కురిసింది. పలు చోట్ల వడగండ్ల వాన పడింది. వర్షం నుంచి ఆశ్రయం పొందడానికి బౌరింగ్ దవాఖాన ప్రహరీ పక్కకు చేరిన వారిపై అది కూలిపోవడంతో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. మరణించిన వారిలో ఎక్కువ మంది వీధి వ్యాపారులే. ఘటనా స్థలిని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సందర్శించి మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల పరిహారాన్ని ప్రకటించారు. జరిగిన ఘటనపై నిర్లక్ష్య కోణం ఏదైనా ఉందా అన్న విషయంపై దర్యాప్తు జరిపిస్తానని తెలిపారు. భారీ వర్షం కారణంగా నగరంలో వివిధ ఘటనల్లో మరో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. కాగా, భారీ వర్షానికి చర్చి స్ట్రీట్‌లోని ఐకానిక్ బుక్‌వామ్ పుస్తకాల దుకాణంలోకి వరద నీరు చేరడంతో 5 వేల పుస్తకాల వరకు పాడైపోయినట్టు దుకాణ యజమాని తెలిపారు.

## కవిత పార్టీ ‘తెలంగాణ రక్షణ సేన’కు ఈసీ గుర్తింపు

**‘టీఆర్ఎస్ నాకే రాసిపెట్టి ఉందేమో’**

**టీఆర్ఎస్ పేరును అధికారికంగా కవిత పార్టీకి ఇచ్చిన ఈసీ**

**తెలంగాణ రక్షణ సేన పేరును ఆమోదించిన ఈసీ**

**ఈనెల 25న టీఆర్ఎస్ పార్టీ పేరు ప్రకటించిన కవిత**




కల్వకుంట్ల కవిత పార్టీ ‘తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)’కు ఆమోద ముద్ర వేసింది. తెలంగాణ రక్షణ సేన పేరును ఈసీ ఆమోదించింది. ఈ నెల 25న పార్టీ పేరు తెలంగాణ రాష్ట్ర సేనగా ప్రకటించారు. అయితే తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పేరును ఈసీ ఆమోదం తెలిపింది. టీఆర్ఎస్ పార్టీకి అనుమతినస్తూ బంజారాహిల్స్‌లోని కవిత నివాసంలో ఎన్నికల సంఘం అధికారులు లేఖ అందజేశారు. ఆరంభంలో తెలంగాణ ప్రజా జాగృతి, తెలంగాణ జాగృతి, తెలంగాణ రక్షణ సేన, తెలంగాణ రాష్ట్ర జాగృతి, తెలంగాణ ప్రజాశక్తి తదితర పేర్లలో ఒక పేరుతో రాజకీయ పార్టీ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ కవిత కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు.

**తెలంగాణ అస్తిత్వ పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తా :** తెలంగాణ రక్షణ సేన పేరుకు ఈసీ ఆమోదంపై కవిత హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్‌కు ఈసీ ఆమోదం తెలిపిందని ఎక్స్ వేదిగా తెలిపారు. సమస్త తెలంగాణ సమాజానికి తెలియచేయడానికి సంతోషిస్తున్నానని, జనవరిలో ఈసీ నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తు చేశామని అన్నారు. మొత్తం ఐదు పేర్లతో దరఖాస్తు చేసుకున్నామని, మూడో ప్రాధాన్యతగా ఇచ్చిన పేరును ఈసీ ఆమోదించిందని వెల్లడించారు. టీఆర్ఎస్ తనకు రాసిపెట్టి ఉందేమో అని తెలిపారు. రెండు దశాబ్దాలుగా చేస్తున్న కృషిని కొనసాగిస్తానని, తెలంగాణ అస్తిత్వ పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తానని స్పష్టం చేశారు.

**అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చు :** కొత్త పార్టీ పేరు అంశంలో కల్వకుంట్ల కవితకు ఈసీ లేఖ రాసింది. తెలంగాణ రక్షణ సేన పేరును ప్రాథమికంగా ఈసీ ఖరారు చేసింది. పార్టీ పేరుపై రెండు జాతీయ, రెండు స్థానిక పత్రికల్లో ప్రకటన ఇవ్వాలని ఈసీ సూచించింది. కొత్త పార్టీ పేరుపై అభ్యంతరాలుంటే తెలపాలన్న ఎన్నికల సంఘం 30 రోజుల్లోపు అభ్యంతరాలను తెలపాలని పేర్కొంది. అభ్యంతరాల పరిశీలన తర్వాత పార్టీ పేరు ఖరారు చేస్తామని ఈసీ ప్రకటించింది.

## 226 సీట్లకుపైగా నెగ్గుతాం..!

**- ఎగ్జిట్ పోల్స్‌ను తిరస్కరించిన మమతా బెనర్జీ**

**కోల్‌కతా, ఏప్రిల్ 30 :** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై వెలువడిన ఎగ్జిట్ పోల్స్ అంచనాలను సీఎం మమతా బెనర్జీ తోసిపుచ్చారు. 2021 ఎన్నికల్లోనూ ఇదేవిధంగా బీజేపీ విజయం సాధిస్తుందని చెప్పాయని, కానీ ఫలితాలు మరో విధంగా వచ్చాయని అన్నారు. తృణమూల్ 226 స్థానాలను మించి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గురువారం పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులను ఉద్దేశించి మమతా బెనర్జీ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. 4వ తేదీన కౌంటింగ్ కేంద్రాల వద్ద కార్యకర్తలు కాపలాగా ఉండాలని పిలుపునిచ్చారు.



## రూ.1208.41 కోట్లతో క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్ల నిర్మాణం

అమరావతిలో క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్ల నిర్మాణానికి రూ.1208.41 కోట్లు వ్యయం చేసేందుకు మంత్రివర్గం అమోదం తెలిపింది. సచివాలయ, జీఏడీ, హెచ్ఓడీ టవర్ల నిర్మాణంలో ఫాసేడ్, గ్లేజింగ్, క్లాడింగ్ పనులు చేపట్టేందుకు గానూ రూ.2540 కోట్ల వ్యయం చేసేందుకు, రాష్ట్ర శాసనసభ భవనంలో వివిధ సివిల్ స్ట్రక్చర్ పనులకు గానూ రూ.798 కోట్లను వ్యయం చేసేందుకు ఆమోదం లభించింది. ఎల్పీఎస్ జోన్ 11లో రోడ్లు, డ్రైన్లు, నీటి సరఫరా, మురుగునీటి పారుదల లాంటి మౌలిక సదుపాయాలను చేపట్టేందుకు ఆమోదం తెలిపింది. రాజధానిలో 220 కేవీ లైన్స్ రీరూటింగ్ చేసేందుకు రూ.1180.54 కోట్ల మేర పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు.

**పెన్షన్ మంజూరు నిబంధనల్లో మార్పు:** 2వ దశ ఎల్పీఎస్ గ్రామాల్లో రైతులకు యాన్యుటీ, పెన్షన్ మంజూరు కోసం నిబంధనల్లో మార్పు చేసేందుకు అమోదం తెలిపింది. మెట్ట భూములకు ఎకరాకు రూ.40 వేల చొప్పున, జరీబుకు రూ.60 వేలకు కౌలును పెంపుకు అలానే ప్రతీ ఏటా మెట్ట భూములకు రూ.3 వేల చొప్పున, జరీబు భూములకు రూ.5 వేల చొప్పున పదేళ్ల పాటు పెంచెందుకు ఆమోదం లభించింది. వివిధ సంస్థలకు భూములను కేటాయించే ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జలవనరులు, రెవెన్యూ, రవాణ శాఖలకు సంబంధించి పరిపాలనా అనుమతులు, సేవల మెరుగు ప్రతిపాదనలకు ఆమోదించిందని మంత్రి కేశవ్ వెల్లడించారు.

## జూన్‌లో రాష్ట్రానికి ప్రధాని మోదీ

**మహానాడు నిర్వహణకు ప్రదేశాల పరిశీలన :** ఈ నేపథ్యంలో మహానాడు వేదిక మార్చడం అవసరం అని పార్టీ అధిష్ఠానం భావించి నెల్లూరు జిల్లాలో మహానాడు నిర్వహణకు అనువైన ప్రదేశాలను పరిశీలించమని జిల్లా పార్టీ నేతలకు సూచనలు పంపింది. నెల్లూరు వేదికగా ఎంపిక అయితే, అక్కడి సౌకర్యాలు, రవాణా, భద్రతా ఏర్పాట్లను బాగా పరిగణలోకి తీసుకోవాల్సి ఉ ంటుంది.

**ఏర్పాట్లపై ముందస్తు ప్రణాళికలు :** పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, కార్యనిర్వాహక అధ్యక్షులు లోకేశ్‌లు ఈ వేదిక మార్పు అంశంపై తుది నిర్ణయాన్ని త్వరలో తీసుకోనున్నట్లు తెలుస్తుంది. గత సంవత్సరంలో కడప గడ్డపై ఘనంగా నిర్వహించిన మహానాడు విజయవంతం కావడంతో ఈసారి కూడా వేదిక ఎంపిక ఏర్పాట్లపై జాగ్రత్తగా ముందస్తు ప్రణాళికలు తయారు చేయడం కీలకం.

**సాఫీగా సాగేలా పార్టీ కార్యాచరణ :** ప్రధాని పర్యటనతో సంబంధించి ఏర్పాట్ల సమస్యలను దృష్టిలో పెట్టుకుని, వేదిక మార్పు ద్వారా మహానాడు నిర్వహణ సాఫీగా సాగేలా చూడాలని పార్టీ ఉద్దేశిస్తోంది. నెల్లూరు వేదికగా ఎంపిక అయితే అక్కడి స్థానిక నేతలతో సమన్వయం పెంచి, భారీ జనసమూహాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు సిద్ధమవుతుందని తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీ పసుపు పండుగ మహానాడు వేదిక మార్పు నిర్ణయం ప్రధానంగా ప్రజాస్వామిక, సాంకేతిక కారణాల వల్ల పునరాలోచనలో ఉంది. పార్టీ నేతల బృందం ఈ అంశంపై త్వరలో తుది నిర్ణయం వెల్లడిస్తుందని అంచనా.

## 657 కళాఖండాలు తిరిగి భారత్‌కు అప్పగింత



న్యూయార్క్, ఏప్రిల్ 30 : భారత్ నుంచి అపహరించి అమెరికాకు తీసుకువచ్చిన పలు పురావస్తు కళాఖండాలను భారత్‌కు అమెరికా అప్పగించింది. పలు దర్యాప్తు సంస్థలు స్వాధీనం చేసుకున్న 14 మిలియన్ డాలర్ల విలువైన 657 పురావస్తు కళాఖండాలను న్యూయార్క్‌లోని మన్‌హట్టన్ జిల్లా అటార్నీ కార్యాలయం భారత్‌కు అప్పగించింది. న్యూయార్క్‌లోని భారత కాన్సులేట్ రాజ్‌లక్ష్మీ కదం హాజరైన ఒక కార్యక్రమంలో జిల్లా అటార్నీ అల్విన్ ఎల్ బ్రాగ జూనియర్ ఈ అప్పగింతను ప్రకటించారు. అక్రమ రవాణాదారుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సుభాష్ కపూర్, అక్రమ రవాణాలో దోషిగా తేలిన నాన్సీ వీనర్‌ల నుంచి వీటిని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

## సముద్ర గర్భంలో తప్ప గల్ఫ్‌లో మీకు చోటు లేదు

ఇరాన్ సుప్రీం నాయకుడు అయాతొల్లా మొజ్తబా ఖమేనీ అమెరికాను మహా సైతానుగా అభివర్ణిస్తూ గురువారం విమర్శలు గుప్పించారు. ఇరాన్ అణు, క్షిపణి సామర్థ్యంపై రాజీపడే ప్రసక్తి లేదని ఆయన స్పష్టంచేశారు. ఖమేనీ పంపిన లిఖితపూర్వక ప్రకటనను ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్‌లో చదివి వినిపించారు. ఇరాన్‌కు చెందిన వ్యూహాత్మక కార్యక్రమాలపై రాజీపడబోమని, అవి జాతీయ సార్వభౌమత్వానికి కేంద్రంగా ఉంటాయని ఖమేనీ స్పష్టం చేశారు. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో అమెరికన్లకు స్థానం లేదని ఆయన ప్రకటించారు.

## ప్రమాదవశాత్తు మరణించిన యూట్యూబర్. ఒంగోలు కుర్రాడు. కుటుంబానికి ఐదు లక్షలు ఆర్థిక సహాయం చేసిన 164 గ్రామాల కాపులు.

**-కాపులు చేసినఆర్థిక సహాయ విషయం తెలిసిన ప్రతి ఒక్కరి నోట ప్రశంసల జల్లు**






**కందుకూరు విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్** కదలూరు మరబోట్ల వివాదంపై 164 గ్రామాల కాపుల వేదిక పాకలలో ఏర్పాటుచేసిన విఫలం కావడంతో మరల రామాయపట్నంలో కూడా అనుకున్న రీతిలో సమావేశం జరగనందున చివరిగా ఈనెల 22వ తారీకు కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు మండలంలోని చాకిచర్ల పెద్ద పట్టపు పాలెంగ్రామంలో 164 మత్స్యకార గ్రామాల కాపుల సమావేశం నిర్వహించారు. ఈ కాపుల వేదికను గ్రామ కాపుల ఆహ్వానం మేరకు న్యూస్ కవరేజ్ చేయడానికి మండలం తో పాటు నియోజకవర్గస్థాయి పాత్రికేయులు హాజరయ్యారు. సమావేశం ముగిసిన అనంతరం పాత్రికేయులు తిరుగు ప్రయాణం లో దురదృష్టవశాత్తు ఒంగోలు కుర్రాడు యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్న శివారెడ్డి అనుపాత్రికేయుడు చాకిచెర్ల తుమ్మలు మలుపు వద్ద మోటార్ సైకిల్ ప్రమాదంలో మరణించాడు. మృతునికి భార్య 9సం 5సం వయసు కలిగిన ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. అతని మరణంతో ఆ కుటుంబం దిక్కులేని వారయ్యారు. ఈ విషయం తెలుసుకున్న సహచర పాత్రికేయులు ఈ సమాచారాన్ని చాకిచర్ల పెద్ద పట్టపు పాలెం గ్రామ కాపులకు విన్నవించుకోగా సానుకూలంగా స్పందించిన కాపులు ఈనెల 29వ తేదీన 164 గ్రామాల కాపుల సమావేశం నిర్వహిస్తున్నామని ఆ సమావేశంలో పాత్రికేయుని కుటుంబానికి తమ వంతు సాయం చేస్తామని హామీ ఇచ్చారు. మాట ఇచ్చిన ప్రకారం బుధవారం సమావేశం నిర్వహించి . ఈ సమావేశంలో పాత్రికేయని ఇద్దరు చిన్న పిల్లలను కూడా తీసుకొని వెళ్లడంతో ఆ సమావేశంలో. పిల్లలను చూసిన కాపులు చెలించిపోయారు. మా మత్స్యకారుల జీవన విధానాన్ని కట్టుబాట్లను బయటి ప్రపంచానికి తెలియజేయడానికి వచ్చి దురదృష్టవశాత్తు మరణించిన పాత్రికేయుని కుటుంబానికి న్యాయం చేయాల్సిన బాధ్యత మాపై ఉంది అని, 164 గ్రామాల కాపుల సమక్షంలో ఇద్దరు చిన్న పిల్లల పేరుపై ఐదు లక్షల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేస్తామని సమావేశంలో ప్రకటించారు. కాపులు ఆర్థిక సాయం ప్రకటించడంతో సమావేశంలో హర్షధ్వానాలు మారుమోగాయి. అదేవిధంగా తోటి పాత్రికేయుని కుటుంబానికి సాయం చేసినందుకు మండలంలోని పాత్రికేయులు 164 గ్రామాల మత్స్యకార కాపులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అద్దం

అద్దం అనేది ఎప్పుడూ
అబద్ధం చెప్పదు
కాబట్టే అది పగిలిపోతుంది
మనిషి అనేవాడు నిజం
చెప్పడు కాబట్టే అందరికీ
అలా దూరమైపోతున్నాడు
చేతిలో ఉన్నంత సేపు
దేని విలువ అర్థం కాదు
ఒకసారి చెయ్యి జారిపోయాక
దాని విలువ అర్థమవుతుంది
అది వెలకట్టలేని వస్తువైనా
ఎంత గొప్ప మనిషైనా అంతే!
కొందరు పదే పదే
ఊత పదం లాగా అంటుంటారు
నువ్వెంత? నీ బ్రతుకెంత?
అసలు విషయం తెలియదు
ఎవరి బ్రతుకైనా సరే
నీటి బుడగలాంటిదేనని
మనిషి ఈరోజుల్లో
గౌరవం సంపాదించాలంటే
ముందు ధనం సంపాదించాలి
ఇప్పుడు మనిషిని చూసి
గౌరవించేవారు
కనుమరుగయ్యారు
ఇక్కడ ఉన్నవారందరూ
డబ్బును బట్టి మాత్రమే
మనిషికి మర్యాద ఇస్తున్నారు.



**రచన : కె.మురళీమోహన్ రాజు**
**నెల్లూరు.**
**చరవాణి : 9866179385**

## పల్లె వీక్షణ"లో భాగంగా అనంతవరంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పర్యటన

దగదర్తి: జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల గురువారం దగదర్తి మండలం అనంతవరం గ్రామంలో "పల్లె వీక్షణ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుంచే జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి గ్రామంలో విస్తృతంగా పర్యటించిన ఆయన, క్షేత్రస్థాయిలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్వయంగా పరిశీలించారు.

**పర్యటనలోని ముఖ్యాంశాలు:**

ఉపాధి హామీ పరిశీలన: గ్రామ శివారులో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు నేరుగా వెళ్లిన కలెక్టర్, పనుల నాణ్యతను మరియు కూలీల హాజరును తనిఖీ చేశారు. ఆధార్ క్యాంపు: గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎస్టీల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆధార్ క్యాంపును సందర్శించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పర్యవేక్షించారు. ఉద్యానవన పంటలు: గ్రామంలో నేచురల్ ఫార్మింగ్, డ్రిప్ ఇరిగేషన్ పద్ధతుల్లో పండిస్తున్న డ్రాగన్ ఫ్రూట్, మామిడి తోటలను పరిశీలించి, సాగు విధానాలపై రైతులతో చర్చించారు. అంగన్‌వాడీ కేంద్రం: అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, చిన్నారులతో ముచ్చటించి వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం మినీ గోకులాన్ని కూడా



పరిశీలించారు. గిరిజనులకు భరోసా: గిరిజన కాలనీలో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చదువుకు దూరంగా ఉ న్న గిరిజన చిన్నారులను పాఠశాలల్లో చేర్పిస్తూ, వారికి స్వయంగా అడ్మిషన్ పత్రాలను అందజేశారు. ప్రభుత్వ సేవలు ప్రతి గడపకూ అందాలన్నదే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రామిరెడ్డి అభినందన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి..



**కావలి, గురువారం-30** కావలి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా సేవలందించిన కొంగలవీటి రామిరెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా ఘన అభినందన సభ నిర్వహించారు. కావలి పట్టణంలోని కలయిక కళ్యాణమండపంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమం అధికారులు, స్నేహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో ఎంతో ఆనందోత్సాహాలతో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గారు హాజరై రామిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను కొనియాడుతూ, ఫారెస్ట్ శాఖలో రామిరెడ్డి అద్భుతంగా పనిచేసి మంచి పేరు సంపాదించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తన విధుల్లో క్రమశిక్షణ, నిబద్ధతతో వ్యవహరించి అందరికీ ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. ఉద్యోగ జీవితాన్ని విజయవంతంగా పూర్తిచేసుకున్న రామిరెడ్డి, ఇకపై తన కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అలాగే సమాజ సేవలో కూడా చురుకుగా పాల్గొని తన అనుభవాన్ని ప్రజల మేలు కోసం వినియోగించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సహచరులు రామిరెడ్డితో తమ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సేవలను స్మరించుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొని ఘనంగా సన్మానించారు...

## బొట్టా ఆదినారాయణ నివాళి అర్పించిన ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి..



**దగదర్తి, వెలుపోడు గ్రామం, గురువారం.. 30** నెల్లూరు జిల్లా,దగదర్తి మండలం వెలుపోడు గ్రామానికి చెందిన బొట్టా ఆదినారాయణ ఉత్తర క్రియలు గురువారం ఆయన స్వగృహంలో నిర్వహించారు. ఈ ఉత్తర క్రియల కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు పాల్గొని ఆదినారాయణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి ఈ దుఃఖాన్ని భరించే శక్తి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆదినారాయణకు నివాళులు అర్పించారు...

## లోకేష్ గారికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎన్నికై, ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన రాష్ట్ర విద్య ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ గారికి కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, రాష్ట్ర అభివృద్ధికి లోకేష్ గారి నాయకత్వం మరింత దోహదం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు..

## శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, నార్త్ మోపూర్ ఎస్ ఎస్ సి ఫలితాల్లో ప్రతిభా కిరీటం



నార్త్ మోపూర్‌లోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ 2026 సంవత్సరం 10వ తరగతి (రాజ) ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి మరోసారి తన విద్యా ప్రాభవాన్ని చాటుకుంది. "కృషి ం క్రమశిక్షణ = ఘనవిజయం" అనే నినాదాన్ని నిజం చేస్తూ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. విద్యార్థుల పట్టుదల, ఉపాధ్యాయుల సమర్థ మార్గదర్శనం, తల్లిదండ్రుల ప్రోత్సాహం కలిసి ఈ విజయానికి బలమైన పునాదిగా నిలిచాయి. ఈ ఏడాది ఫలితాల్లో ఎం. యశ్విని 586/600 మార్కులతో ప్రథమ స్థానాన్ని అధిరోహించగా, ఎస్‌కే. ఆఫ్రిన్ సుల్తానా 577 మార్కులతో ద్వితీయ స్థానం, ఎన్. సింధు ప్రియ 571 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. "శ్రమించినవారే శిఖరాన్ని చేరుతారు" అన్న మాటను ఈ విద్యార్థులు తమ విజయాలతో సాక్షాత్కరించారు. అదేవిధంగా, 10 మంది విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించగా, 26 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు నమోదు చేయడం పాఠశాల యొక్క స్థిరమైన విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తోంది. "ప్రతిభకు వేదిక -- శ్రీ చైతన్య" అన్న విశ్వాసాన్ని ఈ ఫలితాలు మరింత బలపరిచాయి. ఈ ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది అభినందిస్తూ, "ఈరోజు విజయం -- రేపటి భవిష్యత్తుకు బాట" అనే సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు.

## పదవ తరగతి విద్యార్థులు అధైర్యానికి లోను కావద్దు : ఎస్ ఐ శివ నాగరాజు




విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల పట్ల విద్యార్థులు ధైర్యంగా ఉ ండాలని. కందుకూరు పట్టణ ఎస్ఐ శివ నాగరాజు సూచించారు. విజయాలు, అపజయాలు జీవితంలో సహజమని, పాస్ అయినా ఫెయిల్ అయినా ఎవ్వరూ అధైర్యానికి గురికావద్దని అన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులను తల్లిదండ్రులు మందలించకుండా ఓదార్చి ధైర్యం చెప్పాలని, ఎలాంటి క్షణికావేశాలకు లోనుకావద్దని ఎస్ఐ శివ నాగరాజు విజ్ఞప్తి చేశారు.

# మేడేను పండుగలా నిర్వహించాలి

**సిపిఐ, ఏఐటీయూసీ పిలుపు**




మే 1 న నిర్వహించే మేడేను పండుగ వాతావరణంలో నిర్వహించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై. ఆనందమోహన్, సిపిఐ కౌన్సిల్ సభ్యులు ఉప్పుటూరి మాధవరావు లు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినాలు తీసుకొని వచ్చి కార్మికుల కష్టాలు తీర్చిన రోజును మేడేగా జరుపుకుంటామని వారు తెలిపారు. కార్మిక శక్తిని ప్రపంచానికి చాటి చెప్పేలా మేడే నిర్వహించటం జరుగుతుందని, మేడే రోజున జరిగే కార్యక్రమాలకు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి కార్మిక శక్తి ఏమిటో అర్థమయ్యేలా కార్మికులు మే డే నిర్వహించబోతున్నారని వారు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా భాష, మతం సామాజిక వర్గం, దేశం, రాష్ట్రం తారతమ్యం లేకుండా కార్మికులు ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే మే1న ఘనంగా కార్మిక లోకం నిర్వహించనుందని తెలిపారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని ఈ నేపథ్యంలో కార్మికుల సమస్యల కోసం కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. మేడే సందర్భంగా కందుకూరు నియోజకవర్గంలో అన్నిచోట్ల ఆయా ప్రాంతాల్లో ఏఐటియుసి జండా ఆవిష్కరణ జరుగుతుందని అన్ని వర్గాల, అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## సీఎంఆర్ఎఫ్‌తో పేద ప్రజలకు ఆరోగ్య రక్ష

– ఒకే రోజు 68 మందికి 69 లక్షలు అందజేత

– అర్హులకు చెక్కులు అందజేసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ నిధులతో రాష్ట్రంలోని పేద ప్రజల ఆరోగ్య రక్షణకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే, పొలిట్ బ్యూరో సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం నగరంలోని విపిఆర్ క్యాంపు కార్యాలయంలో 68 మంది లబ్ధిదారులకు 69 లక్షల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఇందులో ఎంపీ పరిధిలో 7 మందికి 5 లక్షలు, ఎమ్మెల్యే పరిధిలో 61 మందికి 64 లక్షలు అందించారు. ఎంపీ, ఎమ్మెల్యే పరిధిలో ఇప్పటివరకు దాదాపు 10 కోట్ల విలువైన చెక్కులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ... పేద ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు కోట్లాది రూపాయల సీఎంఆర్ఎఫ్ నిధులు ఇస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్టానికి చంద్రబాబు నాయుడు లాంటి మానవతావాది ముఖ్యమంత్రిగా ఉండటం ప్రజల అదృష్టంగా అభివర్ణించారు. పేద కుటుంబాలలో ఎవరికైనా పెద్ద జబ్బు చేసి ఆ కుటుంబం ఆర్థికంగా చితికిపోతే నేనున్నానంటూ జవీ=ఖీ ద్వారా ఆదుకుంటున్నారని చెప్పారు. 23 నెలల కాలంలోనే కోవూరు నియోజకవర్గంలో 804 మంది బాధితులకు 8.47 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందచేశామన్నారు. పేదల గుండెల్లో ధైర్యాన్ని నింపుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియచేసారు.

## బిఆర్ ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థుల విజయవిహారం: టెన్త్ ఫలితాల్లో మార్కుల జాతర..!



నేడు ప్రకటించిన ఏపీ 10వ తరగతి పరీక్షా ఫలితాలలో కందుకూరు బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. +.అపర్ణ–(597/600), జ౧.ఛార్మి (597) టాప్ మార్కులతో సత్తా చాటారు. అలాగే వీరితో పాటూ..595(1),594(2),593(5),592(2),591(5),590(4),మొత్తంగా (590) మార్కులకు పైన 21 మంది విద్యార్థులు, (580) కి పైన 41 మంది,(550)కి పైన 110 మంది,(500) కి పైన 175 మంది మార్కులు సాధించి కందుకూరు పట్టణంలో చరిత్ర లో ఎన్నడూ లేని విధంగా, ఎవరికీ సాధ్యం కాని రీతిలో ఆక్స్ ఫర్డ్ విద్యార్థులు విజయ దుందుభి మ్రోగించారు. ఈ సందర్భంగా దీ= ౹ాశఖీూ=ణ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ..మా విద్యార్థులు సాధించిన ఈ అద్భుతమైన విజయం మాకెంతో గర్వకారణం అన్నారు. వారి క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమకు ఈ ఫలితాలే నిదర్శనమని కొనియాడారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కరరావు మాట్లాడుతూ..ఈ విజయంలో మా ఉపాధ్యాయ బృందం కృషి వెలకట్టలేనిదన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా,వారిని మానసికంగా సిద్ధం చేసి, ప్రతి విషయంలోనూ మార్గదర్శకులుగా నిలిచారని, పక్కా ప్రణాళికతో బోధించడం వల్లే ఈ ప్రభంజనం సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి.నరేంద్ర బాబు,డీన్, ప్రిన్సిపాల్స్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ఒప్పిచర్లలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి పర్యటన



**విజ్ఞాన దినపత్రిక,మణికుమార్ పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం** నేడు ఉదయం 10 గంటలకు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కారంపూడి మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని పొట్టి శ్రీరాములు కాలనీలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని శ్రీకరం చుట్టాన్నున్నారు. . అనంతరం అదే గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి పంగులూరి. పుల్లయ్య తెలిపారు. మండలంలోని కూటమి నేతలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## టెన్త్ క్లాస్ ఫలితాలలో మండలం మొదటి ర్యాంకు సెకండ్ ర్యాంకు "సెయింట్ జాన్స్ "విద్యార్థులు



**పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, విజ్ఞాన్ దినపత్రిక మణికుమార్.**

పల్నాడు జిల్లా కారంపూడి మండలం కేంద్రమైన స్థానిక సెయింట్ జాన్స్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ టెన్త్ ఫలితాలలో మండలం ర్యాంకు ప్రభంజనం సృష్టించారు. మొదటి ర్యాంకు సయ్యద్ హైదర్ వలీ (584/600) ౦/శీ ఖాదర్ తల్లి మై మునిస కారంపూడి. రెండవ ర్యాంకు కొమర శ్రావణి(582 / 600) ణ/శీ నరసింహారావు తల్లి సావిత్రి కారంపూడి. కొత్త మణి దీప్తి 569 /600మార్కులుం/శీ ప్రసాద్ తల్లి రాధా అడిగోప్పల సాధించారు. టెన్త్ క్లాస్ పరీక్ష హాజరైన వారు 50 మంది గాను ఫస్ట్ క్లాస్ 44 సెకండ్ క్లాస్ 6 సాధించారు. 500 మార్కులు సాధించి వారిలో27 మంది విద్యార్థులును. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మర్రి అనిల్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో చరిత్రలోని ఎన్నడూ లేని విధంగా ఎవరికి సాధ్యం విద్యార్థులు సెయింట్ జాన్స్ విద్యార్థులు విజయ దుందుభిరి మోగించారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈకార్యక్రమంలో భాగంగాస్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ బినోమ స్కూల్ సిబ్బంది తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలియపరిచారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రలు ఏర్పాటు : గోళ్ళ. సురేష్ యాదవ్




**విజ్ఞాన్ దినపత్రిక మణికుమార్ పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం**

ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రలు ఏర్పాటు చేయడం జరిగిందని టిడిపి మండల అధ్యక్షులు గోళ్ళ. సురేష్ యాదవ్ అన్నారు. గురువారం కారంపూడి మండలంలోని ఇనుపరాజుపల్లి, పెద్దకొదమగుండ్ల బస్టాండ్ ఆవరణలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నూతన చలివేంద్రాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు.. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. పలు గ్రామాల నుంచి వందల సంఖ్యలో ప్రయాణికులు వస్తుంటారన్నారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు.

## గ్రిద్దలూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థికి మండలస్థాయి ర్యాంక్ ఊటుకూరు కాంప్లెక్స్ సి ఆర్ పి కొంగి పెంచలయ్య కుమారుడు టాప్ లో నిలవడం అభినందనలు వెల్లువ

**సైదాపురం,విజ్ఞాన్ దిన పత్రిక రిపోర్టర్, ఏప్రిల్ 30** నెల్లూరు జిల్లా సైదాపురం మండలంలోనీ ఊటుకూరు కాంప్లెక్స్ సి ఆర్ పి కొంగి పెంచలయ్య కుమారుడు కొంగి శైలుష్ గిద్దలూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల లో చదువు చున్న ఆ విద్యార్థి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సైదాపురం మండలం మొదటి ర్యాంక్ –567 మార్కులను సాధించారు. దీంతో కొంగి శైలుష్ తల్లితండ్రులను మండల ప్రజలుఅభినందనలు తో ముంచెత్తారు. ఇదే స్కూల్లో మండలం లో మూడవ ర్యాంక్ లో బి పల్లవి అనే విద్యార్థి 552 మార్కులు సాధించారు. అలాగే అనంత మడుగు జడ్పీ పాఠశాల విద్యార్థి ఎస్ అనూష మండల స్థాయి లో రెండవ ర్యాంకు ను సాధించారు. అలాగే తురిమెర్ల జడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థి పి అర్చన 552 మార్కులు మండల స్థాయి లో మూడవ ర్యాంకును సాధించారు. ప్రైవేట్ స్కూల్ ఊటుకూరు లోని గెలాక్సీ ఇంగ్లీష్ మీడియం నందు ఎన్ మనస్వని 548,సైదాపురం లోని లక్ష్మి విద్యానికేతన్ స్కూల్ నందు ఎం హిమ బిందు 495 మార్కులు ను సాధించారు.



## పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**విజ్ఞాన్ దినపత్రిక, మణికుమార్,పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం.**

నేడు విడుదలైన పదవ తరగతి ఫలితాలలో కారంపూడి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ, ద్వితీయ స్థానం బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్.కె షమీమున్ 577, బి.రైనపాల్ 576 మార్కులు సాధించినట్లు ఎంఈఓ–2 రవికుమార్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ రవికుమార్ మాట్లాడుతూ 474 మంది విద్యార్థులు పరీక్షలు రాయగ.. 328మంది విజయం సాధించారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఉత్తీర్ణత శాతం తగ్గడంతో బాధను వ్యక్తపరిచారు. గత సంవత్సరం రాష్ట్రంలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది.. అలాంటిది ఈ సంవత్సరం వెనక పడిపోవడంతో ఉపాధ్యాయులు బాధను చిందిస్తున్నారు. అనంతరం పదవ తరగతి పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థులకు ఎంఈఓ రవికుమార్ అభినందనలు తెలిపారు.

# శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి కుంభాభిభిషేకం లో పాల్గొన్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**- పొలిట్ బ్యూరో లో స్థానం కల్పించిన టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్ కు ధన్యవాదాలు.**

**- కూటమి ప్రభుత్వ పాలనలలో అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో అమలు అవుతున్నాయి.**

**- కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుంది.**

ఇందుకూరు పేట మండలం మైపాడు సమీపంలోని కృష్ణాపురం గ్రామంలో జరిగిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ కుంభాభిషేక కార్యక్రమలో కోవూరు ఎమ్మెల్యే మరియు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మత్స్యకారుల అండగా ఉంటుందన్నారు. తనను తెలుగుదేశం పార్టీలో అత్యున్నత పదవి అయిన పోలిట్ బ్యూరో సభ్యురాలుగా నియమించడం పట్ల ఆమె తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. ఆర్థిక పరిస్థితి అనుకూలించక పోయిన ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. మత్స్యకార సేవలో పథకంలో గతంలో 10 వేల రూపాయలు వేట విరామ భృతిని ఇప్పుడు 20 యిస్తున్న విషయాన్ని ఆమె ఈ సందర్భంగా మత్స్యకారులకు గుర్తు చేశారు. మత్స్యకారులకు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా పడవలు, వలలు అందజేయనుందని ఆమె పేర్కొన్నారు. కొరుటూరు కృష్ణాపురం గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణానికి 1కోటి రూపాయలు మంజూరు ఉన్నాయని



త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. అలాగే స్థానిక పాఠశాలలో అదనపు గదుల నిర్మించాలన్న స్థానికుల కోరిక మేరకు ఆమె స్పందిస్తూ.. వేసవి సెలవల్లోపు అదనప గదుల నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేయన్నట్లు ఆమె వెల్లడించారు. కృష్ణాపురం గ్రామానికి అంతర్గత రోడ్లు డ్రైన్లు లాంటి కల్పించి అభివృద్ధి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి సంక్షేమం సమపాళ్ళలో అమలు అవుతున్నాయని ఆమె ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట మండలం మరియు మైపాడు, కృష్ణాపురం గ్రామాలకు చెందిన తెలుగుదేశం, జనసేన మరియు బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలతో పాటు మత్స్యకార సామాజిక వర్గ పెద్దలు పాల్గొన్నారు.

# చినపవని పంచాయతీలో అభివృద్ధికి ప్రాధాన్యత : ఎమ్మెల్యే నాగేశ్వరరావు

**నా గెలుపుకు స్థానికులు ఎంతో సహకరించారు**

**అభివృద్ధితో వారి రుణం తీర్చుకుంటాను**

**సత్యనారాయణపురంలో జజ రోడ్లు, వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే**



ఎమ్మెల్యేగా తన గెలుపులో, చినపవని గ్రామస్తుల పాత్ర ఎంతో ఉందని, పంచాయతీలో అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చి వారి రుణం తీర్చుకుంటానని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. లింగసముద్రం మండలం చినపవని పంచాయతీలోని సత్యనారాయణపురంలో 26 లక్షల ఉపాధి పథకం హామీ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో చినపవని పంచాయతీలో గత ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. పంచాయతీలోని చిన్నగ్రామం సత్యనారాయణపురంలో ఈ 22 నెలల కాలంలో 50 లక్షల రూపాయలకు పైగా ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాబోయే మూడేళ్లలో పంచాయతీలో పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తానన్నారు. ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గుర్తించి, ప్రజలకు తెలిసేలా ప్రచారం చేయాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామస్థాయిలో చిన్న చిన్న విభేదాలను పక్కనపెట్టి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కష్టపడాలని ఆయన సూచించారు. అంతకుముందు సిసి రోడ్ల శంకుస్థాపన శిలాఫలకాలను ఆయన ఆవిష్కరించారు.

**వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే :** సత్యనారాయణపురంలో స్వర్గీయ దామా విజయ జ్ఞాపకార్థం, ఆమె భర్త రమేష్, కుమారులు బాలకృష్ణ, హరికృష్ణ లు సుమారు 6 లక్షల రూపాయలతో మంచినీటి శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దానిని ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. బయట ప్రాంతాలలో ఆర్థికంగా స్థిరపడిన వారు, సొంత గ్రామాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు రావాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తరపునుంచి వారికి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ముందుగా గ్రామంలోకి వచ్చిన ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు స్థానిక నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు, మండల టిడిపి అధ్యక్షుడు పూరిమిట్ల గురునాథం, గ్రామ టిడిపి అధ్యక్షుడు మోతుకూరి పర్వతాలు, స్థానిక నాయకులు సోంపల్లి మనోహర్, గొర్రెపాటి శ్రీను, బోయపాటి వెంకటేశ్వర్లు, కొడాలి శ్రీధర్, పారా బుచ్చయ్య, రాళ్లపాడు ఆయకట్టుదారుల సంఘం అధ్యక్షుడు ఏలూరి వెంకటేశ్వర్లు, చినపవని చెరువు నీటి సంఘం అధ్యక్షుడు పొతకమూరి రమేష్, మాధవరపు మహేశ్వరరావు, పోకూరి రవీంద్ర, మాధవరపు బ్రహ్మయ్య, మండల నేతలు వంకాయలపాటి మాల్యాద్రి, గొర్రెపాటి సాంబయ్య, షేక్ నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

